పల్లె కళలకు జీవం పోస్తున్న ప్రభుత్వం: డీపీఆర్వో 20లో



ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా పరకాలలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న కళాకారులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
20
మంగళవారం 29, ఆగస్టు 2017

పునరావాసంలో.. అదుర్స్

పరకాలలో కుక్కల సరోజనకు గొర్రెలను అందిస్తున్న ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు (ఫైల్)



పరకాల మాదారానికి చెందిన దుప్పటి పుష్పకు ఆటోను అందిస్తున్న అధికారులు(ఫైల్)



గుడుంబా తయారీ, అమ్మకాలు మానేసిన వారికి పునరావాసం కల్పించే విషయంలో నూరుశాతం లక్ష్యాన్ని సాధించి జిల్లా ఎక్సైజ్ శాఖ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. గుడుంబాపై ఆధారపడిన కుటుం బాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఈపీఆర్ఎస్(గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాస పథకం)కింద ఎక్సైజ్ అధికారులు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించారు. ఉపాధి కోసం జిల్లా వ్యాప్తంగా రెండు వేల దరఖాస్తులు రాగా, 122 మంది అర్హులుగా గుర్తించి ఒక్కొక్కరికి రూ.రెండు లక్షల చొప్పున కేటాయించారు. గేదెలు, గొర్రెలు, ఆటోలు అందించడంతోపాటు మొబైల్ షాపులను నెలకొల్పించారు. కాగా, గుడుంబా రక్కసి నుంచి బయటపడి, గౌరవంగా బతికేలా ప్రత్యామ్నాయం కల్పించినందుకు సంతోషంగా ఉందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. మరోవైపు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు మోక్షం కలిగించాలని అర్జిదారులు కోరుతున్నారు.

-పరకాల

సంతృప్తి..

- గుడుంబా తయారీదారులు, విక్రేతలకు అధికారుల అండ
- జీఈపీఆర్ఎస్ కింద ప్రత్యామ్నాయ ఉపాధి
- జిల్లాలో 122మందికి యూనిట్ల కేటాయింపు
- ఎక్సైజ్ స్టేషన్లకు వేలాది దరఖాస్తులు
- అర్హుల పరిశీలనలో యంత్రాంగం

కేయూలో పరిశీలిస్తున్న న్యాక్ బృందం



వసతులను పరిశీలిస్తూ..

ప్రగతిపై ఆరా తీస్తూ...

- కేయూలో న్యాక్ బృందం తొలిరోజు పర్యటన
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన విభాగాల అధిపతులు
- విద్యా ప్రమాణాలను తెలుసుకున్న ప్రతినిధులు
- బృందానికి ఘన స్వాగతం పలికిన వీసీ సాయన్న
- నేడు, రేపు కొనసాగనున్న పర్యటన

8

ప్రతీ మొక్కకు గుర్తింపు కార్డు

- పాఠశాలల్లో మొక్కలను విద్యార్థులకు దత్తతివ్వాలి..
- మొక్కకు విద్యార్థి వివరాల కార్డును అమర్చాలి..
- బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు చేయండి..
- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్



గ్రీవెన్స్‌సెల్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

20

సర్పంచ్‌పై చర్యలు తీసుకోండి..

లేదంటే ఆత్మహత్యకు అనుమతించండి..

నెక్కొండ వార్డుమెంబర్ వినతి.. కలెక్టర్ ఆగ్రహం

ఆగిన మగ్గం..!

● నూలు లేక నిలిచిన పనులు
● జీఎస్టీ ఎఫెక్ట్‌తో కార్మికులకు కరువైన పని

శాయంపేట

చేనేత సంఘంలో నూలు లేక మగ్గాలు ఆగిపోయాయి. ఢీలాపడిన చేనేత వ్యవస్థను నమ్ముకున్న కార్మికులకు చేతినిండా పనిలేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీఎస్టీ ఎఫెక్ట్‌తో 15 రోజులుగా నూలు సరఫరా నిలిచిపోవడంతో టవల్స్ నేసే కార్మికులు పనిలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు నూలు సరఫరా చేసి పని కల్పించాలని కార్మికులు కోరుతున్నారు.



శాయంపేటలోని చేనేత సహకార సంఘం భవనం

నూలు లేక నిలిచిన పనులు...

మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికులు సుమారుగా 50 మంది వరకు పని చేస్తున్నారు. అయితే వారం రోజులుగా సింగిల్ సెన్స్ నూలు సరఫరా నిలిచిపోయింది. సంఘానికి జీఎస్టీ నెంబర్ లేకపోవడంతో గోదాం నుంచి నూలును అందజేయడం లేదు. ఈనెలలో చేతినిండా పనికరువైంది కార్మికులు వాపోతున్నారు. మొదట్లో నూలు లేకపోవడంతో భీమ్ నింపకపోవడంతో ఖాళీగా ఉండాల్సి వచ్చిందని, తర్వాత నింపిన క్రమంలో సింగిల్ సెన్స్ నూలు పూర్తిగా అయిపోయింది. వేరే సంఘం నుంచి 10 బెండలను తీసుకుని వచ్చి రెండు రోజుల పాటు నెట్టుకువచ్చారు. తిరిగి 15 రోజులుగా నూలు లేని పరిస్థితి వచ్చింది. రాట్నం చుట్టే కార్మికులు కూడా ఖాళీగా ఉంటున్నారు.

ఇబ్బందులు పడుతున్న కార్మికులు...

కార్మికులు చాలీచాలని కూలీతో కుటుంబాన్ని నెట్టుకువస్తున్నారు. నెలంతా పనిచేస్తే రూ.3వేలు కూడా గిట్టని పరిస్థితి ఏర్పడింది. దీంతో నూలు లేక చేతినిండా పనిలేకపోవడంతో మా పరిస్థితి ఏమిటని కార్మికులు ప్రశ్నించారు. సుమారుగా 30 మంది కార్మికులు ఖాళీగా ఉంటున్నారు.మిగితా కార్మికులు పాలిస్టర్, పర్దింగ్ పనులు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నూలు అందజేయాలని కోరుతున్నారు.

జీఎస్టీ కోసం దరఖాస్తు చేసుకున్నాం

మామిడి శంకర్‌లింగం, చైర్మన్

సంఘానికి జీఎస్టీ నెంబర్ లేకపోవడంతో నూలు సరఫరా నిలిచిపోయింది. సుమారుగా 10-15 రోజులుగా నూలు లేక పని ఉండటం లేదు. నూలును తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

'పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి'

వరంగల్ రూరల్ కల్చరల్: పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు నిచ్చింది. జాక్టో ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రూరల్ జిల్లా అధ్యక్షుడు ఆర్. లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి బి. రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీటీఎఫ్ బి. సమ్మయ్య, జి. రామనోహర్, ఒ. సదయ్య, రాంబాబు, సీహెచ్. సుధాకర్, శ్రవణ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'నిబంధనలు పాటించని 'ప్రైవేటు'పై చర్య తీసుకోవాలి

వరంగల్ రూరల్ : జిల్లాలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు విద్యాసంస్థలు సొసైటీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసుకొని స్కూళ్లను, హాస్టళ్లను నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి నేతలు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణ నేత వ్యవస్థాపకుడు నందనాని రాజేంద్రప్రసాద్, బొమ్మ నాగరాజు, ఎర్ర సురేష్, కొల్లూరి సదానందం, విజయ్ భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యాసంస్థలు వారి ఇష్టారాజ్యంగా విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా అడ్మిషన్ ఫీజు, బోర్డు ఫీజు, టర్మ్ ఫీజు, ట్యూషన్ ఫీజు, రకరకాల పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని ఇలాంటి సంస్థల పై చర్యలు తీసుకోవాలని కోర్టులు చెప్పినా కూడా చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. అంతేగాకుండా విద్యాసంస్థల పేరు పక్కన డీజీ, టెక్నో, కాన్సెప్ట్ నిషేధం అని తెలిసినా కూడా యథేచ్ఛగా విద్యాలయాలు వ్యవహరించి తీరుతో తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్నార్నారు. 2012లో సుప్రీంకోర్టు ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్ ప్రకారం ప్రైవేటు స్కూళ్లల్లో 25 శాతం, వీకర్‌సెక్షన్ ఫీజులో రాయితీ ఇవ్వాలని కోర్టు సూచించినా దాన్ని అమలు చేయకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇలాంటి విద్యాసంస్థల పై చర్యలు తీసుకునేంత వరకు తామంతా ప్రైవేటు విద్యాలయాల సంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా చట్టపరంగా పోరాడుతామని వారు అన్నారు.

ఎస్సీ రైతులకు వ్యవసాయ పరికరాలను అందించాలి

● సమీక్షా సమావేశంలో కలెక్టర్ అధికారులకు ఆదేశం

వరంగల్ రూరల్ : మూడెకరాల భూమి కొనుగోలు చేసిన ఎస్సీ రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా పరికరాలు సబ్సిడీ ద్వారా అందించాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కొనుగోలు చేసిన ఎస్సీ రైతుల బృందానికి ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలని అధికారులను ఆదేశించారు.

గిరిజన రైతుల విజ్ఞాన యాత్ర..

జిల్లాలో ఉన్నటు వంటి అర్హులైన గిరిజన ఉత్తమ రైతులకు దేశంలోని వివిధ వ్యవసాయ ప్రాంతాలకు తీసుకెళ్లామని కలెక్టర్ తెలిపారు. రైతు విజ్ఞాన యాత్రకు అర్హులైన రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగేలా ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని కలెక్టర్ సూచించారు. ఏరియా ఆస్పత్రుల్లో ఉన్న సమస్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు చెప్పిన సమస్యలపై స్పందిస్తూ ముఖ్యంగా డాక్టర్ల సిబ్బంది కొరతపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తానని అన్నారు.

గీసుగొండలో 'తమ్ముళ్ల' సంబురాలు

● నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు

గీసుగొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27 వేల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రం గీసుగొండలో సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లను పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు పత్తిపాక రవీందర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా పార్టీకి పూర్వవైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కందికొండ లింగమూర్తి, దౌడు అనిల్, కేదాసి స్వామి, కుంట స్వామి, రవీందర్‌రెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


గీసుగొండలో బాణాసంచా కాల్చుతున్న టీడీపీ నాయకులు

గోల్డ్‌మెడల్స్, స్కాలర్‌షిప్‌ల పంపిణీ

పరకాల: పరకాల ఆర్యవైశ్య అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గోల్డ్‌మెడల్స్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోపా అధ్యక్షుడు నాగబండి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆపోపా సేవా సంస్థ ప్రతి సంవత్సరం గోల్డ్‌మెడల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ సిరికొండ శ్రీనివాసాచారి మాట్లాడుతూ విద్యను కష్టంగా కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి కల్లూరి నితిన్‌కుమార్ తన తల్లిదండ్రులను కలిపి సన్మానించారు. కార్యక్రమంలో సాహితీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, యెర్ర రాజమౌళి, మణికంఠ రవి, మాదంశెట్టి శివకుమార్, ఎల్లంకి బిక్షపతి, అల్లాడి సతీష్, వెంకటేశ్వర్లు, నటరాజ్, విద్యాసాగర్, శ్రావణ్, రాజేంద్రప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తట్టు వ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

● డీఐవో డాక్టర్ రాంమనోహర్ రావు

వరంగల్ రూరల్ కల్చరల్: తట్టు వ్యాధి నిర్మూలనకు అందరు కృషి చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ డాక్టర్ రాంమనోహర్ రావు అన్నారు. సోమవారం సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మీజిల్స్ రుబెల్లా టీకా కార్యక్రమ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా డీఐవో పాల్గొని మాట్లాడుతూ టీకా వేయిస్తే భవిష్యత్తులో వారి పిల్లలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ బి. అనురాధ, సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లె పాడు దామోదర్, డెమో డాక్టర్ పి. స్వరూపారాణి, డాక్టర్ రేష్మ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ టి. సాంబయ్య,సూపర్‌వైజర్ ఎండి కలీం, లోరా తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు క్రీడారంగం వైపు దృష్టి పెట్టాలి'

సంగెం: విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగం వైపు దృష్టి పెట్టాలని సంగెం ఎంపీపీ బొమ్మాల కట్టయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో సంగెం, పర్వతగిరి మండలాల క్రీడలను తహసీల్దార్ సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గేమ్స్ ఇన్‌చార్జి సుధీర్‌బాబు, మండల విద్యాశాఖాధికారి బ్రహ్మయ్య, హెచ్‌ఎం రవీందర్, పీడీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాధన్నపేట చెరువు తూముకు కొత్త షటర్

● వారం రోజుల్లో పూర్తి కానున్న పనులు
● సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి


చెరువు తూముకు కొత్త షటర్ దింపే పనులను పరిశీలిస్తున్న పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట : నర్సంపేట మండలంలోని వేలాది ఎకరాల పంట భూములకు సాగునీరు అందించే మాధన్నపేట తూముకు కొత్త షటర్‌ను సోమవారం బిగించారు. గత కొద్ది రోజుల క్రితం తూము షటర్ రాడ్ విరిగిపోయి చెరువుకు ప్రమాదం పొంచి ఉందన్న ప్రచారం సాగింది. దీంతో స్పందించిన సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఐబీ డీఈ సుదర్శన్‌రావు, తహసీల్దార్ పూల్ సింగ్‌చౌహాన్‌తో కలిసి రెండు రోజులుగా చెరువు తూము మరమ్మతు పనులను పరిశీలించారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రొక్లైనర్ సహాయంతో తూములో కొత్త షటర్ బిగించే పనులను పూర్తి చేశారు. మరో రెండు రోజుల్లో తూము పాతషటర్‌ను బయటకు తీసి మరమ్మతులు చేశాక మళ్లీ కొత్త షటర్ పక్కన పాత షటర్‌ను బిగించే పనులను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని డీఈ సుదర్శన్‌రావు తెలిపారు. ప్రస్తుత కొత్త షటర్ బిగింపుతో చెరువు ముప్పు తప్పిందన్నారు. వారం రోజుల్లో తూము మరమ్మతు పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్లు బండి ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, మండల శ్రీనివాస్, మచ్చిక నర్సయ్యగౌడ్, వాసం సాంబయ్య, పాల్గొన్నారు.

పైలాన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ఖానాపురం : పాకాల సరస్సును సోమవారం సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, దేవాదుల ఇంజనీరింగ్ అధికారులు సందర్శించారు. దేవాదుల నుంచి గోదావరి జలాలు పాకాలలోకి మళ్లించడానికి టెండర్ల ప్రక్రియ పూర్తయినందున పనులు త్వరితగతిన ప్రారంభించడానికి సంబంధిత దేవాదుల ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పెద్ది సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దిమాట్లాడుతూ గోదావరి జలాలు పాకాల సమీపంలోని జబ్బవాగు నుంచి పాకాల సరస్సుకు మళ్లించనున్నందున జబ్బవాగు ఎటు నుంచి పాకాలలోకి వస్తుందని అనే లోకేషన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. అదే విధంగా పాకాల సరస్సు వద్ద ఏర్పాటు చేయనున్న పైలాన్‌కు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఈఈ రాంచందర్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మోసపూరిత ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వేశ్వర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రావు

గీసుగొండ: మోసపూరిత ప్రకటనలతో ప్రజలను వంచిస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసి బుద్ధిచెప్పాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతుసంఘం సమావేశాన్ని సంకరనేని బాలనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులను ఆదుకుంటామని తెలిపిన ప్రభుత్వం సకాలంలో రుణాలను కూడా అందించలేని దుస్థితిలో ఉందన్నారు. సాదాబైనామాల ద్వారా పట్టాలు ఇప్పిస్తామన్న కేసీఆర్ ఆన్‌లైన్‌లో చేసుకున్న వారికే పట్టాలు ఇవ్వండని అధికారులకు సూచించడం దారుణమన్నారు. రెవెన్యూ అధికారులకు డబ్బులు చెల్లించి సాదాబైనామాలతో రైతులు ధరఖాస్తు చేసుకున్నారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల ద్వారా సేకరించిన కోట్లాది రూపాయలు అధికారుల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. రైతుల వద్ద డబ్బులు తీసుకొని ఆన్‌లైన్ చేయకపోవడం అధికారుల తప్పుకాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సాదాబైనామాకి దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6న నిర్వహించే చలో జైల్‌భరో కార్యక్రమంలో రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వీరగోని శంకరయ్య, రత్నాకర్‌రెడ్డి, సాంబరెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్


రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ సంతోష్

పర్వతగిరి: తహసీల్దార్ కార్యాలయాన్ని శిక్షణ కలెక్టర్ సంతోష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో కలిసి రికార్డులు, రేషన్‌కార్డులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. రెవెన్యూ శాఖపరమైన వివరాలను తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంఆర్‌ఐ మధుసూదన్ వివరించారు.

‘ప్రజాభిమానాన్ని ఓట్ల రూపంలో మార్చుకోవాలి’


సన్నూరులో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న జంగా రాఘవరెడ్డి

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని దానిని ఓట్ల రూపంలో మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సన్నూరులో 45 మంది యూత్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరగా, వారిని జంగా కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తోందని, 2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని, దాని కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా గ్రామాల్లో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బిల్లా సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షు డు హమ్యానాయక్, పార్టీల్లో చేరిన వారిలో చిన్నపాక విజయ్, రవి, సుధాకర్, మల్లేశ్, రవి, శ్రీకాంత్, శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్లయ్య, యాదగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం

ఫుడ్ సెక్యూరిటీ కమిషన్ సభ్యుడు బానోతు సంగులాల్

నర్సంపేట టౌన్: హోటళ్లు,రెస్టారెంట్లలో ఆహారం కల్తీ చేసే వ్యాపారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఫుడ్ సెక్యూరిటీ కమిషన్ సభ్యుడు బానోతు సంగులాల్ అన్నారు. నర్సంపేట ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల్లో, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని లేని యెడల బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న సన్నబియ్యం పథకంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, ఉద్యోగులపై ఉందన్నారు. త్వరలో గురుకులాలు,హాస్టళ్లతో పాటు ప్రైవేట్ హోటళ్లను కూడా తనిఖీలు చేస్తామన్నారు. తనను ఫుడ్ సెక్యూరిటీ కమిషన్ మెంబర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ సందర్భంగా సంగులాల్ కృతజ్ఞతలు తెలిపారు.

‘పంటల పరిశీలనతోనే సమగ్ర సమాచారం’


ఇల్లంద గ్రామశివారు నక్షాను పొందుపరిచిన విద్యార్థులు

వర్ధన్నపేట: తరగతి గదుల్లో బోధించే పాఠ్యాంశాల కన్నా క్షేత్రస్థాయి పర్యటనలు, పంటల పరిశీలనతోనే సమగ్ర సమాచారం, పంటలసాగుపై అవగాహన పెరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ విద్యార్థులు సింధు, శృతి, అమూల్య, సాయిప్రియ, అర్చనలు అన్నారు. సోమవారం మండలంలోని ఇల్లందలో గ్రామ నక్షాను చిత్రీకరించి వివిధ రంగులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చదువులో భాగంగా ఆరునెలలుగా ఇల్లందలో క్షేత్రస్థాయి అవగాహన కోసం ఉండి ఆ గ్రామంలో పంటలసాగు, సాగులో మెలకువలు తాము గ్రహించడంతోపాటు అధునాతన సాగులో తీసుకోవాల్సిన మెలకువలను వివరించి చైతన్య పర్చామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయపురం కుమారస్వామి, ఎంపీటీసీలు సుంకరి సాంబయ్య, గొడిశాల శ్రీనివాస్, రైతులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి

దామెర: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించి, విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని బీజేపీ మండలాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు తహసీల్దార్ బి.సరితకు తమ వినతి పత్రం అందచేశారు.

ఇప్పటికైనా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంకిడి బుచ్చిరెడ్డి, సతీష్, పద్మ, రమేష్, రాజ్‌కుమార్, మొగిలి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

నెక్కొండ: అక్రమంగా తరలిస్తున్న 13.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నెక్కొండ రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నామని ఎస్సై మిథున్ సోమవారం తెలిపారు. రేషన్ బియ్యాన్ని రైళ్ల ద్వారా తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేయగా 35 బ్యాగ్‌ల బియ్యం తరలింపుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కేసులో 9 మంది నిందితులపై కేసులను నమోదు చేశామన్నారు.

చెన్నారావుపేటలోని తండాలకు చెందిన బానోతు అక్యా, బోడా హట్యా, ఈర్య, కాంతమ్మ, రమేశ్, బాదవత్ బాలు, భూక్య ఈర్య, వాకుడోతు ధర్మతో పాటు నెక్కొండకు చెందిన విజయపై కేసులను నమోదు చేశామని వివరించారు. నిందితులు పరారీలో ఉన్నారన్నారు.


నెక్కొండలో రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

నేడు మేడపల్లిలో రెజ్లింగ్ పోటీలు

నల్లబెల్లి : మండలంలోని మేడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 29న(నేడు) పాఠశాలల క్రీడాకారులకు రెజ్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు గుండేటి రవీందర్ వెల్లడించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ 119వ జయంతిని పురస్కరించుకొని, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన క్రీడా విభాగం ఆధ్వర్యంలో నల్లబెల్లి, దుగొండి మండలాలలోని 17 ఏళ్లలోపు బాలబాలికలకు 32, 36, 40, 45, 50 కిలోల విభాగంలో రెజ్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయా మండలాల్లోని బాలబాలికలు పోటీల్లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినిమోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆర్డీవోకు వికలాంగుల వినతి


ఆర్డీవో రవికి వినతి పత్రం అందజేస్తున్న వికలాంగుల నాయకులు

నర్సంపేట టౌన్ : వికలాంగులకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని ఆదర్శ టౌన్ విభిన్న ప్రతిభావంతుల సమాఖ్య (టీవీఎస్, మెప్మా) జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఆర్డీవో రవికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో పింఛన్ పొందుతున్న వికలాంగులకు మొదటి విడతలో డబుల్‌బెడ్‌రూంలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊర్మిళ, పెంచలయ్య, రాజ్‌కుమార్, రజిత, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి యువత డివిజన్ అధ్యక్షుడి ఎన్నిక


నియామక పత్రాన్ని అందుకుంటున్న రాజేష్

నర్సంపేట టౌన్ : తెలంగాణ జాగృతి యువత విభాగం(టీజేవైఎఫ్) నర్సంపేట డివిజన్ అధ్యక్షుడిగా నర్సంపేటకు చెందిన పెండెం రాజేష్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సోల్తి కిశోర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ డివిజన్‌లో టీజేవైఎఫ్ బలోపేతానికి కృషి చేస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు యువతను సంఘటితం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కందకం తవ్వారు... పనులను మరిచారు

దెబ్బతిన్న రోడ్డు... ప్రారంభంకాని డ్రెయినేజీ పనులు

పట్టించుకోని నగరపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు


12వ వార్డులో ఇళ్ల ముందు తీసిన కందకం

నర్సంపేట : పట్టణంలోని 12వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రం సమీపం నుంచి జెండా గద్దె వరకు డ్రెయినేజీ నిర్మించేందుకు కందకం తీసి నిర్మాణ పనులను చేపట్టక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ మురికి కాలువ నిర్మించేందుకు కందకం తవ్వి, పనులను చేపట్టక పోవడంతో స్థానికులు పడరాని పాట్లు పడుతున్నారు. 12వవార్డులో డ్రెయినేజీ నిర్మాణం కోసం నగరపంచాయతీ అధికారులు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ:6లక్షలు కేటాయించారు. టెండర్ పొందిన కాంట్రాక్టర్ కందకం తీసి పనులను వదిలేశారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్డు ప్రజలు నగరపంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కమిషనర్ మల్లికార్జున స్వామి, కౌన్సిలర్ పాలాయిశ్రీనివాస్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కందకం తీయడం వల్లనే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కందకంలో నీరు నిలిచి ఇళ్ల గోడలు కూలిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో కందకంపై వేసుకున్న చెక్కలపై నుంచి నడుస్తూ ప్రమాదాల భారిన పడినా కాంట్రాక్టర్ పనులను ప్రారంభించడం లేదు.

పరిశీలనకే పరిమితమైన ప్రజాప్రతినిధులు

వారం రోజుల క్రితం అధ్వానంగా మారిన రోడ్డును, కందకాన్ని పరిశీలించిన నగరపంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కూడా డ్రెయినేజీ పనులను కాంట్రాక్టర్‌చే ప్రారంభించే చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నరకానికి నకళ్లు నర్సంపేట రోడ్లు

రోడ్ల పరిశీలనలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎర్రయాకూబ్‌రెడ్డి


బురదగా మారిన అంగడిరోడ్డును పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

నర్సంపేట : జిల్లాలోనే అత్యధిక మండలాలు కలిగిన నర్సంపేట నియోజకవర్గ కేంద్రమైన నర్సంపేట పట్టణంలోని అంతర్గత రోడ్లన్నీ అధ్వానంగా మారి నరకానికి నకళ్లుగా మారినా నగరపంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని టీడీపీ మండల అధ్యక్షుడు ఎర్ర యాకూబ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేముల బొందయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని అంతర్గత రోడ్లను పార్టీ నాయకులతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండగ ముందు పట్టణంలోని 19వ వార్డులోని అంగడిబజార్ రోడ్డునిర్మాణ పనులను ప్రారంభించి అర్థాంతరంగా వదిలేశారన్నారు. దీంతో కంకర లేచి గుంతల మయమై ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం కూరగాయల మార్కెట్‌కు వెళ్లే ప్రజలు, వాహనదారులు, అంగడి బజార్ ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి అంగడి రోడ్డు పనులను ప్రారంభించే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు మహదేవుని రాజవీరు, కొయ్యడి సంపత్, బంక రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.

'బాబు పాలనను మైమరిపిస్తున్న కేసీఆర్'



సమావేశంలో మాట్లాడుతున్న లావుడ్య రాజు

నర్సంపేట : ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు కొనసాగించిన పరిపాలనను కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం మైమరిపిస్తుందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లావుడ్య రాజు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల 17వ వర్ధంతి సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 28, 2000 సంవత్సరంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై అప్పటి బాబు ప్రభుత్వం పోలీసులచే జరిపించిన కాల్పుల్లో విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ అనే ముగ్గురు మృతి చెందారన్నారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో బాబు పాలన మాదిరిగానే కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రపంచ బ్యాంక్ షరతులకు తలొగ్గి కేసీఆర్ లక్షల కోట్ల నిధులను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థల అభివృద్ధికే పాటుపడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, కట్టన్న, సంపత్, నర్సింహస్వామి, హేమంత్, మోహన్, లక్ష్మణ్, ఓదెలు పాల్గొన్నారు.

'ఉద్యమాలు అణిచివేసే ప్రభుత్వాలకు పతనం తప్పదు'

చెన్నారావుపేట : ప్రజా ఉద్యమాలను అణిచి వేయాలనుకున్న ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 17 సంవత్సరాల క్రితం విద్యుత్ ఉద్యమంలో అమరులైన అమరులకు నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, ఐలయ్య, మధుకర్, నగేష్, యాకుబ్, మల్లేష్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా సుధాకర్

నెక్కొండ : మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మకుల సంఘం అధ్యక్షుడిగా శంకరబత్తుల సుధాకర్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లేటి కృష్ణమాచారి తెలిపారు. మండలంలోని చంద్రుగొండకు చెందిన సుధాకర్ రెండు కులాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని గుర్తించి అధ్యక్షుడిగా నియమించినట్లు వివరించారు.

'విమోచనదినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి'

నర్సంపేట టౌన్ : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సోల్తి రవి డిమాండ్ చేశారు. నర్సంపేటలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పైండ్ల అర్జున్, కక్కెర్ల శివ, కిరణ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దుగ్గొండి : మండలంలోని మదిరలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లొల్లాటి రాజు కుటుంబానికి సోమవారం ట్రాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. రాజు ట్రాక్టర్ల యూనియన్‌లో సభ్యత్వం పొందాడు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మేదరి మొగిలి, కార్యదర్శి తిరుపతి, రాజన్న, తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీ కళాశాలలో సెమినార్

ఖానాపురం : మండలంలోని ఐనపల్లిలోని మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో క్యాన్సర్ రీసెర్చ్ మేనేజర్(లండన్) ఆకుల శ్రీధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రతాప్, ప్రిన్సిపాల్ కిషన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

'కమ్యూనికేషన్ రంగంలో డిజిటల్ సిగ్నల్స్ కీలకం'

నర్సంపేట : కమ్యూనికేషన్ రంగంలో డిజిటల్ సిగ్నల్స్ కీలకమని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రముఖ యూజీ కన్సల్టెంట్ డైరెక్టర్ మధుసూధన్‌రావు అన్నారు. మండలంలోని లక్నెపల్లి శివారు బిట్స్ కళాశాలలో డి.ఎస్.పి ప్రాసెసర్స్‌పై నాలుగు రోజుల పాటు జరుగనున్న అవగాహన సదస్సును సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ సిగ్నల్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, మెడికల్, డయాగ్నసిస్, స్పేస్, ఎక్స్‌ప్లోరేషన్ లెన్స్ అనువర్తనాల వినియోగాన్ని తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ వీఎస్.హరిహరన్, ఏవో సురేశ్, మేనేజర్ యాదగిరి, ఈసీఈ విభాగాధిపతి ఆసియాసుల్తానా, కోఆర్డినేటర్ రాధాకృష్ణ, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగుల ఫోరం మండలాధ్యక్షుడి ఎన్నిక

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లికి చెందిన కొత్తపల్లి స్వామి తెలంగాణ వికలాంగుల ఫోరం మండలాధ్యక్షుడిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాజు సోమవారం తెలిపారు. స్వామి వికలాంగుల హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి, బోడగిన్నా తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకోండి'

చెన్నారావుపేట : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్స్ పొందాలనుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎం ఫ్లోరెన్స్ తెలిపారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 10వ తరగతిలో అడ్మిషన్ పొందేవారు ఆధార్‌కార్డు, రెండు పాస్ ఫోటోలు, ఇంటర్ అభ్యర్థులు 10 తరగతి మెమో, రెండు పాసు ఫోటోలతో రావాలన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 99081440860, 9441990110, 9848088150 లను సంప్రదించాలని సూచించారు.

రోడ్డుపై కందకం.. పూడ్చేదెప్పుడో..



రోడ్డుపై పూడ్చకుండా వదిలేసిన కందకం, బురదమయమైన రోడ్డు

ఖానాపురం : పైపులైన్ నిర్మాణం కోసం తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో రహదారిపై ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని ధర్మరావుపేటలోని 5వ వార్డులో పైపులైన్ నిర్మాణం కోసం జీపీ సిబ్బంది రహదారిపై కందకాలను తవ్వింది. పైపులైన్ నిర్మాణాలు పూర్తయినా అసంపూర్తిగా కందకాలను పూడ్చి వేయడంతో గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డుపై రాత్రి వేళల్లో వాహనదారులు వెళుతూ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే గుంతలను పూడ్చి వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మండల సమాఖ్య నూతన కమిటీ



నూతన కమిటీ ప్రతినిధులు

పర్వతగిరి : మండల సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏపీఎం అశోక్ తెలిపారు. అధ్యక్షురాలిగా కూడికల విమల, కార్యదర్శిగా అల్లాడి రేణుక, కోశాధికారిగా రంగు స్వప్న, సహాయ కార్యదర్శిగా అక్కల సునిత, ఉపాధ్యక్షురాలిగా సరస్వతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

'సాక్షర భారత్' ప్రేరకుల సమ్మె

నెక్కొండ : శ్రమకు తగిన వేతనాలను ఇవ్వకుండా వెట్టిచాకిరికి చేపిస్తున్నారంటూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం సాక్షరభారత్ మండల, గ్రామ ప్రేరక్‌లు సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో తమను భాగస్వాములను చేస్తున్నప్పటికీ 10 నెలల నుంచి వేతనాలను ఇవ్వడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి పరిష్కరించే వరకు సమ్మెను విరమించమన్నారు. అనంతరం ఎంపీడీవో కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ రాళ్లబండి రాంబాబు, అధ్యక్షుడు సాంబరాజు, ఎంసీవోలు, వీసీవోలు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న సాక్షరభారత్ ప్రేరక్‌లు

వన్‌బీలు రాక రైతుల ఇక్కట్లు

వర్ధన్నపేట : బ్యాంకు పంట రుణాల కోసం అవసరమయ్యే 1-బీఫాంలు రాకపోవడంతో రైతులు ఇక్కట్ల పడుతున్నారని కాంగ్రెస్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీ అంటూ నాలుగు దఫాలుగా చెల్లించడంతో రైతులు గందరదోళంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

'భూ సమస్యల పరిష్కారానికి రైతులు సహకరించాలి'

ఖానాపురం : రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం పూర్తి వివరాలను రెవెన్యూ అధికారులకు అందించి సహకరించాలని తహసీల్దార్ రజిని కోరారు. సోమవారం కొత్తూరులో సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన భూమి రికార్డుల శుద్ధీకరణ రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టి రైతుల భూముల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చి రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ రజిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ శారద, నవీన్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

'సెప్టెంబరు 1న బ్లాక్ డేగా పాటించాలి'



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

పర్వతగిరి : నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 1న బ్లాక్ డేగా పాటించాలని టీసీపీఎస్ఈఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బసికె రాజు, దామోర రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్‌లో టీసీపీఎస్ఈఏ, డీటీఎఫ్, టీఎస్‌యుటీఎఫ్, టీపీటీఎఫ్, టీపీయుఎస్, డీటీఎఫ్, టీటీయూ సంఘాల ఆధ్వర్యంలో గోడప్రతికలను ఆయా సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ తరువాత నియమితులైన ఉద్యోగులందరికీ నూతన పెన్షన్ విధానం అమలవుతుందని దీని వల్లన చనిపోయినా, పదవీవిరమణ పొందిన ఉద్యోగుల కుటుంబాలకు భద్రత కరువై రోడ్డున పడుతున్నారన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. సెప్టెబర్ 1న కలెక్టరేట్‌ల వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, రామస్వామి, రఘుపతిరెడ్డి, శివప్రసాద్, రమేష్, కామేశ్వర్, రత్నం, శేషగిరి, హరిలాల్, కృపాల్, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

మండల జాగృతి సంస్థ కన్వీనర్‌గా నజీమా



నియమక పత్రాన్ని అందుకుంటున్న నజీమా

నల్లబెల్లి : మండల జాగృతి సంస్థ కన్వీనర్‌గా నల్లబెల్లికి చెందిన యండి. నజీమా నియమితులైయ్యారు. జిల్లా కేంద్రంలో జాగృతి జిల్లా కన్వీనర్ సమ్మక్క చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమె అందుకున్నారు. ఈ సంధర్భంగా సోమవారం మండలకేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మహిళలను సమన్వయపరిచి జాగృతి సంస్థ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్‌లోని మోడల్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యనిపుణులు డాక్టర్ భరత్‌రెడ్డి, గైనకాలిస్టు ఉజ్వల విద్యార్థులకు పరీక్షలు చేశారు. విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సీన్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీ, రాజ్‌కుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న అధికారులు

దుగ్గొండి : మండల కేంద్రంలోని స్పోర్ట్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద సోమవారం శ్రీపరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణరావు, ఎంపీడీవో భాస్కర్, సర్పంచ్ చందన పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డించారు. వారు మాట్లాడుతూ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, రఘు, నరేందర్, చంద్రమౌళి, లవకుమార్, కుశకుమార్ పాల్గొన్నారు.



దుగ్గొండిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్, ఎంపీడీవో

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలకేంద్రంలోని హనమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, మల్లయ్య, అనిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి'

ఖానాపురం : మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని స్వచ్ఛభారత్ మిషన్(ఎస్‌బీఎం) జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశం, సర్పంచ్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కొత్తూరులో దుర్గామల్లేశ్వర, ఇందిరా గ్రామైఖ్య మహిళా సంఘాల సభ్యులకు మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నాటికి కొత్తూరులో 100శాతం మరుగుదొడ్ల నిర్మించుకొని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో సీఏలు విజిత, శోభ, ఎస్‌బీఎం కన్సల్టెంట్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

'మహిళలు స్వశక్తితో ఎదగాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజయ నామనాయక్

రాయపర్తి : మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ విజయ నామనాయక్ అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వర్ణభారతి మండల సమైక్య సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం ఐకేపీ డీపీఎం పృధ్వీరాజ్ మాట్లాడుతూ సంఘాల బలోపేతానికి ఆర్థికాభివృద్ధితో పాటు సభ్యులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలన్నారు. అనంతరం ఏపీఎం రమాదేవి వార్షిక నివేదికను చదివి వినిపించారు. వార్షిక బడ్జెట్ ప్రణాళిక, నిర్దేశిత లక్ష్యాలను రూపొందించారు. ఈ సమావేశంలో ఏసీ దయాకర్, సిబ్బంది అనిత, దేవేంద్ర, స్వామి, యాదగిరి, పాలకవర్గం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఏఎన్‌ఎంకు తీవ్రగాయాలు

గీసుగొండ: మండలంలోని ఎఫ్‌సీఐ గోదాంల వద్ద వరంగల్-నర్సంపేట రోడ్డుపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న రమాదేవి ఆమె భర్త ధీరజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

స్థానికుల కథనం ప్రకారం బ్యాంకు పని కోసం రమాదేవి, ఆమె భర్త ద్విచక్ర వాహనంపై వరంగల్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో భార్యభర్తలకు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

రమాదేవికి కుడిచెయ్యి విరుగగా, ముక్కుకు తీవ్రగాయం అయింది. ధీరజ్‌కు కాలు విరిగింది. గాయపడ్డ వీరిని ఎంజీఎంకు తరలించగా రమాదేవికి 20 కుట్లు పడ్డాయని డాక్టర్ సౌజన్య తెలిపారు.



వ్యాన్, ఆర్టీసీ బస్సు ఢీ

ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

దామెర: వ్యాన్(ఆక్సిడెంట్ అయితే రికవరీ చేసే వాహనం), ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన సోమవారం ఒగ్లాపూర్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ములుగు వైపు నుంచి హన్మకొండ వైపుకు వెళ్తోంది. భూపాలపల్లి వైపు నుంచి వరంగల్ వైపుకు రిపేర్‌లో ఉన్న లారీని తీసుకెళ్తున్న వ్యాన్ ఆర్టీసీ బస్సు వెనక భాగంలో ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సులో 45మందికి పైగా ప్రయాణికులు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

ముగిసిన కరాటే పోటీలు

పరకాల: క్రియేటివ్ కరాటే సిల్వర్స్‌జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ కోసం అమరులైన వారి జ్ఞాపకార్థం పట్టణంలో 18 జిల్లాలకు చెందిన విద్యార్థులకు రెండు రోజులపాటు కరాటే పోటీలను నిర్వహించారు. సీనియర్ స్పైరింగ్ బాలికల్లో నిజామాబాద్‌కు చెందిన శ్రీవాణి, జూనియర్‌లో వరంగల్‌కు చెందిన అన్మయి, సబ్ జూనియర్‌లో సౌంగిత, బాలురలో తారక్, సాయిసిగ్నిష్, సీనియర్‌లో వైష్ణవి, కార్తిక్ గెలుపొందారు. కటాస్‌లో ప్రసన్న, నితీష్‌లు విజయం సాధించారు. గెలుపొందిన వారికి స్థానిక ఎస్సై శ్రీకాంత రెడ్డి చేతుల మీదుగా మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, డాక్టర్ మంత్రి కాశయ్య, బండి సారంగపాణి, మార్త రాజభద్రయ్య,చంద్రమౌళి, పాపయ్య, మాడ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు (28-08-2017)
కూరగాయల ధరలు (10 కిలోలకు)

పేరు	కనిష్ఠ	గరిష్ఠ
టమాట	400	420
పచ్చిమిర్చి	180	200
దేశిచిక్కుడు	400	420
గోరుచిక్కుడు	200	220
ధాన్యం (100 కిలోలు)		
విజయమసూరి(0)	2100	2100
జనుములు	2512	2512
కందులు కొత్తవి	4050	4321
పత్తి (వ్యాపారస్తులు)	4800	5125
పప్పులు క్వింటాల్‌కు		
కంది పప్పు	4900	6000
పెసరపప్పు	5800	6800
స్టీల్, సిమెంట్ ధరలు		
సిమెంట్ (బస్తాకు)	320	330
స్టీల్ (వైజాగ్)	4400	4550
నూనెలు కిలో...రూ.		
పల్లినూనె	95.00	100.00
పామోలిన్	58.00	60.00
-బులియన్ మార్కెట్ (10 గ్రాములు)		
బంగారం		30.200
వెండి		41.000

ధరలు
నెక్ ధర 100 కోడిగుడ్లకు రూ. 315
వరంగల్ టౌన్...

సినిమాలు

● **పరకాల**

జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : లై
నటరాజ్ : నక్షత్రం

● **నర్సంపేట**

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి
జయశ్రీ : ఫిదా
అరవింద : జయ జానకీ నాయక

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అంగన్‌వాడీలో వేడి పాలల్లో పడిన బాలుడు

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా): అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యంతో అభంశుభం తెలియని మూడేళ్ల బాలుడు వేడి పాల గిన్నె లో పడి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో జరిగింది.

మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ రెండో సెంటర్(ఎస్సీ కాలనీ సెంటర్)లో ఏడుగురు మూడేళ్లలోపు పిల్లలు హాజరయ్యారు. ఈక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ గదిలో మండల కేంద్రానికి చెందిన సోమారపు ప్రణీత్‌తేజతో పాటు మరోకరు సరదాగా నెట్టుకుంటూ గదిలో ఉన్న పాలగిన్నెలో పడడంతో ప్రణీత్‌తేజ్‌కు తీవ్రగాయాలయ్యాయి. అంగన్‌వాడీ టీచర్ సోమరపు విజయ్, ఆయా లక్ష్మి వెంటనే స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. ఈక్రమంలో అక్కడి వైద్యులు సీతారాంరాజు, అక్షయ్ బాలుడికి ప్రథమ చికిత్స చేసి వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేశారు. బాలుడికి 45 శాతం పాలతో శరీరం కాలిపోయిందన్నారు.

పరిశీలించిన జిల్లా శిశు సంక్షేమ అధికారి

అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే పాల గిన్నెలో బాలుడు పడ్డాడనే సమాచారంతో జిల్లా శిశు సంక్షేమ అధికారి లేనినా, సీడీపీవో శిరీష, చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి ఎస్. ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన విషయంపై జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా, శిశు సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయిలకు ఫోన్లో సమాచారం అందించారు. దీంతో విజయేంద్రబోయి, కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశాల మేరకు అంగన్‌వాడీ సెంటర్ టీచర్ విజయతో పాటు, ఆయా లక్ష్మిలను విధుల నుంచి తొలగిస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

అనంతరం బాలుడి ఆరోగ్యంపై కలెక్టర్ ప్రీతిమీనా ఐసీడీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిశు సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయి ఖర్చును తామే భరిస్తామని చెప్పారు. నాణ్యమైన వైద్యం అందించేందుకు అధికారులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటున్నారు.

కాగా, సంబంధిత సూపర్‌వైజర్ల పర్యవేక్షణ లోపంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



బాలుడికి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేస్తున్న వైద్యులు



అంగన్‌వాడీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న శిశు సంక్షేమ అధికారి లెనినా

45 శాతం కాలిన శరీరం

ఎంజీఎం ఎమర్జెన్సీ వార్డులో చికిత్స

అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణం

బాధ్యులైన టీచర్, ఆయాల తొలగింపునకు ఉత్తర్వులు

చికిత్సకు అయ్యే ఖర్చు భరిస్తాం : మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయి

గున్నేపల్లిలో అంగన్‌వాడీ టీచర్ తొలగింపు

దంతాలపల్లి: మండలంలోని గున్నేపల్లి గ్రామంలోని రెండో అంగన్‌వాడీ టీచర్ మద్దుల రజితను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సోమవారం జిల్లా శిశు సంక్షేమాధికారి లెనినా తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పీడీ శిరిష ఇచ్చిన నివేదికలో రజిత గత సంవత్సరం పాటు విధులకు గైర్హాజరు కావడంతో మూడుసార్లు మెమోలు జారీ చేసిన స్పందన లేకపోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగింపునకు చర్యలు తీసుకున్నామన్నారు.

పశువులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత



పోలీసులు పట్టుకున్న కంటైనర్

మహబూబాబాద్ క్రైం : పశువులను భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న కంటైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పశువులను తరలిస్తున్న కంటైనర్ రావడంతో పరిశీలించారు. అందులో సుమారు 45 ముసలి ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. సదరు ఎద్దులు వయసు మీరాయని, అవి వ్యవసాయానికి పనికి రాకుండా ఉండడంతో వ్యాపారులు కబేళాలకు తరలిస్తున్నారని తెలుస్తోంది. కాగా ఎద్దులను స్థానిక పశువైద్యాధికారికి అప్పగించారు. వాటిని పరీక్షించిన వైద్యులు వ్యవసాయానికి పనికి వస్తాయా? పనికిరావా? ధ్రువీకరించి వాటిని పనికి వస్తే గోశాలలకు, పనికిరాకపోతే కబేళాలకు పంపనున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

సీనియర్ పాత్రికేయుడు వీఏఎన్ రాజు మృతి



కాజీపేట టౌన్: కాజీపేటకు చెందిన సీనియర్ పాత్రికేయుడు వీఏఎన్ రాజు (87) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి పరిస్థితి విషమించి రహమత్‌నగర్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.

రాజు ఆంధ్రప్రభ దినపత్రికలో పాత్రికేయుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. 1994లో ప్రెస్‌క్లబ్ తాత్కాలిక అధ్యక్షుడిగా, 2006లో బీజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా పనిచేశారు. మృతుడికి భార్య రత్నావతి, కుమారుడు సుబ్రహ్మణ్యం, కుమార్తెలు కనకరత్నం, నాగమణి ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రాజు 1962లో కాజీపేటకు వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. రాజు భౌతికకాయానికి సోమవారం ఉదయం వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి దుంపల పవన్, జర్నలిస్టు సంఘాల నాయకులు దాసరి కృష్ణారెడ్డి, పీవీ కొండల్‌రావు, లెనిన్, వి.నారాయణరెడ్డి, శంకర్‌రావు శెండెసి, పెరుమాండ్ల వెంకట్, శివకుమార్, వెంకట్, విఠల్, దయాసాగర్‌తో పాటు కాజీపేట, మడికొండ ప్రాంతాలకు చెందిన విలేకరులు నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పలువురు నాయకులు కూడా రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాజీపేట చౌరస్తాలో స్థానిక విలేకరులు రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాజీపేట విద్యానగర్‌లోని శ్మశానవాటికలో రాజు అంత్యక్రియలను నిర్వహించారు.

కాళేశ్వరంలో వరుణయాగం

వర్షాలు సక్రమంగా కురవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ పూజలు

కాళేశ్వరం(జయశంకర్ జిల్లా): వానలు సక్రమంగా కురవాలని, పంటలు పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీముక్తీశ్వర స్వామి ఆలయంలో సోమవారం సహస్ర ఘటాభిషేకం, వరుణయాగాన్ని అర్చకులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు.

అంతకుముందు మంగళ వాయిద్యాలతో ఆలయం నుంచి త్రివేణి సంగమ గోదావరి వరకు వెళ్లి కలశాలతో నీటిని తీసుకొచ్చి స్వామివారికి సహస్ర ఘటాలతో అభిషేకాలు నిర్వహించి వరుణయాగాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, జడ్పీటీసీ హసీనాబాను, ఎంపీపీ వసంత, సర్పంచ్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.



గోదావరికి పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు

ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి

పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదు

దాడిని ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు

గణపురం(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని హరిజన కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పుజారి సుదయ్యపై సోమవారం ఉదయం ఇదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు దాడిచేశారు. పాఠశాల సమీపంలో నివాసముంటున్న అలూరి మొగిలి కుమార్తె, అల్లుడు మట్టపు చూపుగా గణపురం వచ్చారు. గత శనివారం ఉదయం వీరి ఐదు సంవత్సరాల కూతురు పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లింది. ఈ సమయంలో పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడు సుదయ్య చిన్నారిని పలకరించి మాట్లాడాడు. అనంతరం ఆ చిన్నారిని ఇంటికి వెళ్లమని చెప్పాడు. ఈ విషయంపై చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాపను వేధించాడంటూ సోమవారం పాఠశాలకు వచ్చిన సుదయ్యపై ముకుమ్మడిగా దాడిచేశారు. ఈ సంఘటన విషయమై ఎవరి వాదనలు వారు వినిపిస్తున్నారు. అసలు సంఘటన వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కానున్నాయి. కాగా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసు విచారణ ప్రారంభించారు. దాడిలో గాయపడిన ఉపాధ్యాయుడు సుదయ్యను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సుదయ్యను ఎంఈవో చిలువేరు సురేందర్ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. సంఘటనను వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఖండించాయి.



ఉపాధ్యాయున్ని పరామర్శిస్తున్న ఎంఈవో

కాళేశ్వరం అభివృద్ధిపై నేడు సీఎం సమీక్ష

శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హైదరాబాద్‌లో మంగళవారం సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. గతేడాది కాళేశ్వరం ప్రాజెక్టు భూమిపూజ కోసం వచ్చినప్పుడు రూ.25కోట్లు మంజూరు చేయగా ఇటీవల పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి పనులను ఖరారు చేశారు. త్వరలో టెండర్లు నిర్వహించనుండడంతో సీఎం కేసీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్‌తోపాటు ఆలయ ఈవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు.

రూ.100, 50 నోట్ల రద్దు ప్రచారంలో నిజం లేదు

ఎస్‌బీఐ వరంగల్ ప్రధాన శాఖ చీఫ్ మేనేజర్ మురళి

గిర్మాజీపేట(వరంగల్): రూ.100, 50 కరెన్సీ నోట్లు సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు రద్దు అవుతాయంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని భారతీయ స్టేట్ బ్యాంక్ వరంగల్ ప్రధాన శాఖ ముఖ్య మేనేజర్ నందం మురళి చెప్పారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ ఆర్‌బీఐ నుంచి తమకు ఏలాంటి సమాచారంలేదన్నారు. పది రూపాయల నాణాలు చెల్లవంటూ ఇటీవల జరిగిన ప్రచారం తరహాలోనే ఈ ప్రచారం కావొచ్చని, ప్రజలు ఈ ప్రచారాన్ని నమ్మరాదని సూచించారు.



నీటితో నిండిన పంప్‌హౌజ్ ప్రదేశం

వర్షంతో కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు ఆటంకం

కాళేశ్వరం: వర్షంతో కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు ఆటంకం కలుగుతోంది. మూడు నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా ప్రాజెక్టు నడుస్తున్న కన్నెపల్లి, అన్నారం పంప్‌హౌజ్ ల్లోకి నీరు చేరడంతో ప్రాజెక్టు పనులకు ఆటంకం కలుగుతోంది. కాంట్రాక్టు సంస్థ అధికారులు నీటిని తోడేందుకు ప్రయత్నిస్తున్నారు.

వసతులను పరిశీలిస్తూ.. ప్రగతిపై ఆరా తీస్తూ...

కేయూలో న్యాక్ బృందం తొలిరోజు పర్యటన ◆ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన విభాగాల అధిపతులు బృందానికి ఘన స్వాగతం పలికిన వీసీ సాయన్న ◆ నేడు, రేపు కొనసాగనున్న పర్యటన



ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న న్యాక్ బృందం



ఎన్‌సీసీ రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న ఎన్‌సీ గౌతం



క్యాంపస్‌లోని తెలుగు విభాగంలో వివరాలు సేకరిస్తున్న న్యాక్ బృందం

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్): నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని విద్యా ప్రమాణాల పరిశీలనకు శ్రీకారం చుట్టింది. మధ్య ప్రదేశ్‌లోని మహాత్మగాంధీ చిత్రకూట్ గ్రామోద్యోయ విశ్వ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం కేయూకు చేరుకుంది. వారికి కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న పరిపాలన భవనం వద్ద ఉదయం 10గంటలకు స్వాగతం పలికారు. బృందంలోని గౌతం సన్యాల్, కన్హయ్య అహుజ, ఏవీ సింగ్ మధ్నావత్, సీహెచ్‌పీ పాండే, సంజీవ్‌పురి, వైకే గుప్తాలకు వీసీ పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎన్‌సీసీ కేడెట్లు కవాతు నిర్వహించి వందనం సమర్పించారు.

అనంతరం పరిపాలన భవనంలో వీసీ సాయన్న న్యాక్ బృందానికి వర్సిటీ ప్రొఫైల్స్‌పై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం న్యాక్ ప్రతినిధులు బృందాలుగా విడిపోయి క్యాంపస్‌లో పర్యటన ప్రారంభించారు. సోషల్ సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విభాగాలను ఒక బృందం, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం,సెరీకల్చర్, కామర్స్ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, తెలుగు, పొలిటికల్‌సైన్స్, స్టాటిస్టిక్స్ విభాగాలను రెండో బృందం, ఫార్మసీ, ఫిజిక్స్, మ్యాథ్స్, లైబ్రరీ, ఎకనమిక్స్, ఎడ్యుకేషన్, లైబ్రరీ సైన్స్ విభాగాలను మూడో బృందం సభ్యులు పరిశీలించారు. అలాగే మహిళా అధ్యయన కేంద్రం, ఫారిన్ రిలేషన్స్ ఆఫీస్, ఎన్‌ఎస్‌ఎస్, ఇండస్ట్రి లింకేజీ విభాగం, యోగా సెంటర్, పరీక్షల విభాగాలను కూడా సందర్శించారు. డీన్ ప్రొఫెసర్ శ్రీనాథ్, సీనియర్ ప్రొఫెసర్లు సారంగపాణి, గోపికృష్ణ న్యాక్ బృందం వెన్నంటి వుండి అవసరమైన సమాచారం అందచేశారు.

పర్యటన ఇలా...

ఉన్నతాధికారులు రూపొందించిన షెడ్యూల్ ప్రకారం న్యాక్ బృందం పర్యటన సాగింది. బృందం సభ్యులు హిందీలో మాట్లాడుతుండడంతో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని ట్రాన్స్‌లేటర్‌గా ఏర్పాటు చేశారు. సైన్స్, ఆర్ట్స్, సోషల్ సైన్స్ డీన్‌లను కలుపుకుని ఆయా విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాల హెడ్స్ తమ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాక్ ప్రతినిధులు ల్యాబ్‌లు, తరగతి గదులు తిరిగి స్థితిగతులను చూశారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

మౌలిక సదుపాయాలపై దృష్టి..

క్యాంపస్‌లో ఆయా డిపార్టుమెంట్లకు చెందిన విభాగాధితులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన తర్వాత, విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి న్యాక్ బృందం నోట్ చేసుకుంది. విద్య, పరిశోధనలతో పాటు మౌలిక వసతులకు వర్సిటీలో ఏ విధమైన ప్రాధాన్యం ఉందనే విషయంపై పరిశీలన చేసింది. పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో చెప్పిన అంశాలను వర్సిటీ అధికారులు నివేదిక రూపంలో న్యాక్ బృందానికి అందచేశారు.

విదేశీ విద్యార్థుల కళ..

న్యాక్ బృందం పర్యటన వేళ కేయూ క్యాంపస్ విదేశీ విద్యార్థులతో కళకళలాడింది. పరిశోధనల కోసం సైన్స్ డిపార్టుమెంట్లకు వారు తరలిరావడంతో సందడి కనిపించింది. అన్ని డిపార్టుమెంట్‌లలో పూర్తి స్థాయిలో విద్యార్థులు, అధ్యాపకులు హాజరు కావడంతో క్యాంపస్ నూతన కళను సంతరించుకుంది.

పూర్వ విద్యార్థుల సమావేశం..

యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో భేటీ అయ్యారు. కామర్స్ విభాగం సెనినార్ హాల్‌లో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పురప్రముఖులతో కుడా భేటీ అయ్యారు. మహబూబాబాద్ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, బీఆర్ అంబేద్కర్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.సీతారామారావు, మాజీ సెనేట్ మెంబర్ బండా ప్రకాశ్, నవలా రచయిత అంపశయ్య నవీన్, రిటైర్డు ప్రొఫెసర్లు కాత్యాయని విద్మహే, డాక్టర్ రాంకిషన్, కాళేశ్వర్‌రావు, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



న్యాక్ బృందం సభ్యులతో మాట్లాడుతున్న ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్

నేటి పర్యటన వివరాలు...

న్యాక్ బృందం పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం క్యాంపస్‌లోని కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, స్పోర్ట్స్ బోర్డు, అడ్మిషన్ల డైరెక్టరేట్, ఎస్సీ,ఎస్టీ సెల్, బీసీ సె ల్, ఆరోగ్య కేంద్రంతోపాటు ప్రిన్సిపాల్ కార్యాలయం, ఇతర విభాగాలను సందర్శిస్తారు.

రేపు నివేదిక..

న్యాక్ ప్రతినిధులు సోమ, మంగళవారాల్లో తమ పరిశీలన ద్వారా సేకరించిన సమాచారాన్ని నివేదిక రూపంలో ఈ నెల 30న వెలువరించనున్నారు. అదే రోజు సాయంత్రం వీసీతో జరిగే సమావేశంలో ఈ రిపోర్టును అందజేస్తారు. వారు పేర్కొన్న అంశాల ఆధారంగా గ్రేడ్ కేటాయింపు జరుగుతుంది. వర్సిటీ అభివృద్ధి, నిధుల కేటాయింపు న్యాక్ ఇచ్చే గ్రేడ్‌పైనే ఆధార పడి ఉంటుంది. దీంతో ఎ ప్లస్ గ్రేడ్ దక్కేందుకు అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా శ్రమిస్తున్నారు.

పరిశీలించిన అంశాలు ఇవే..

డిపార్టుమెంట్ల వారీగా ప్రొఫెసర్లు ఎందరు.. అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎందరు.. ఖాళీలు ఎన్ని.. కాంట్రాక్టు పద్ధతిలో ఎందరు పనిచేస్తున్నారు... ఇలా పలురకాల విషయాలను న్యాక్ ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. డిపార్టుమెంట్లు సాధించిన ప్రగతి ఏమిటి... పొందిన గ్రాంట్ ఎంత... రీసెర్చ్ ప్రాజెక్టులు ఎన్ని.. వచ్చిన డబ్బు ఎంత.. దేనికి ఖర్చు చేశారు.. ఖర్చు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా.. అని ప్రశ్నించారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలు ఏమిటి... విద్యార్థుల అడ్మిషన్లలో స్త్రీ, పురుష నిష్పత్తి ఎంత అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

సైన్స్ గ్రూపులతో పాటు ఆర్ట్స్, సోషల్ సైన్స్ గ్రూపుల్లో సాప్ డిపార్టుమెంట్లు పొందిన గ్రాంటు ఎంత... ఏ విధంగా ఖర్చు చేశారు... అడ్వజయిరీ కమిటీ మీటింగ్‌లు నిర్వహించారా.... నిర్వహిస్తే ఎన్ని నెలల వ్యవధిలో నిర్వహించారు... నిధులను పద్ధతి ప్రకారం ఖర్చు చేశారా... అనే అంశాలపై దృష్టి కేంద్రీకరించారు. డిపార్టుమెంట్ల అధ్యాపకులు ప్రచురించిన పుస్తకాలు, రాసిన ఆర్టికల్స్‌పై సమాచారం సేకరించారు.



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

న్యాక్ పర్యటనను పురస్కరించుకొని సోమవారం రాత్రి యూనివర్సిటీ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ప్రదర్శించిన పేరిణి నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యాక్ పీర్ కమిటీ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు.

ప్రజాస్వామ్యంలో మార్పు రావాలి

80 వేల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం..

జైలుశాఖ డైరెక్టర్ జనరల్ వీకే సింగ్



మాట్లాడుతున్న జైలుశాఖ డైరెక్టర్ జనరల్ వీకే.సింగ్

కృష్ణకాలనీ(జయశంకర్ జిల్లా): ప్రజాస్వామ్యంలో మార్పు వచ్చే దిశగా ప్రతీ ఒక్కరు తమ పద్ధతులు మార్చుకోవాలని జైలుశాఖ డైరెక్టర్ జనరల్ వీకే సింగ్ అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాలులో జిల్లా సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య అధికంగా ఉందని, ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశం వెనుకంజలో ఉండటం బాధకరమన్నారు. ఇందుకు గాను ప్రతీ ఒక్కరు మననుంచే మార్పు రావాలని కోరుకుంటూ.. అందరు విద్యనభ్యసించేలా చర్యలు చేపట్టాలని, ప్రపంచంలోని 30 శాతం నిరక్షరాస్యుల్లో భారతదేశంవారే ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఆకలితో బాధపడేవారి శాతం ఎక్కువగా ఉందని, ప్రస్తుతం బంగ్లాదేశ్, నేపాల్, బూటన్, చివ రకు పాకిస్తాన్ కంటే వెనుకంజలో భారతదేశం ఉందన్నారు. ప్రజల్లో మార్పు రాకుంటే గడిచిన 70 సంవత్సరాల్లో లేని అభివృద్ధి.. రాబోయే 70 సంవత్సరాల్లో కూడా చూడలేమని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మండల, గ్రామ కమిటీలు వేసుకొని ప్రజలంతా మార్పు దిశగా అడుగులేయాలని సూచించారు. గ్రామస్థాయిలోని సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించుకునేలా సమష్టిగా ఉండాలన్నారు.

తెలంగాణ జైలు బంగ్లాదేశ్ తదితర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా చేశామని, 1400 మంది సిబ్బందితో కలిసి.. కట్టుగా అభివృద్ధికి దోహదం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జైళ్లను సైనిక్ స్కూలుగా మార్చి.. వేలిముద్ర వేసే 80 వేల మందికి పైగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సిటిజన్ ఫోరం అధ్యక్షులు శ్యాంప్రసాద్, కమిటీ సభ్యులతో పాటు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

పరకాల: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు హన్మకొండలోని తన నివాసంలో సోమవారం అందజేశారు. పరకాల మండలంలోని రాజిపేట గ్రామానికి చెందిన రమేష్‌కు రూ. 34వేలు, ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన కుమారస్వామికి రూ. 60వేలు, సీతారాంపురం గ్రామానికి చెందిన తిరుపతికి రూ. లక్ష, పులిగిల్ల గ్రామానికి చెందిన రమాదేవికి రూ. లక్ష, ఆత్మకూర్ మండలం దుర్గంపేటకు చెందిన లీలావతికి రూ. 1.50లక్షలు, తీగరాజుపల్లి గ్రామానికి చెందిన రంజిత్‌చారికి రూ. 28వేలు, గీసుకొండ మండలం మచ్చాపురానికి చెందిన రాజుకు రూ. 12,500ల చెక్కులను అందజేశారు.

డేరా బాబా ఆస్తులను జాతీయం చేయాలి

ఎంసీపీఐ(యూ)జిల్లా కార్యదర్శి రవి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రవి

శాయంపేట: అత్యాచారం కేసులో దోషిగా ఉన్న గుర్మిత్‌రామ్ రహిమ్‌సింగ్(డేరా బాబా) ఆస్తులను జాతీయ చేయాలని ఎంసీపీఐ(యూ)జిల్లా కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శాయంపేట మండలం వసంతాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డేరా బాబా అనుచరులు సృష్టించిన విధ్వంస కాండను ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటనలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని పేర్కొన్నారు. మండలంలో సాదాబైనామా సర్వేను త్వరగా పూర్తి చేసి పాస్‌పుస్తకాలను అందజేయాలని, ఇందిరమ్మ ఇళు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించాలని తెలిపారు. వర్షాలకు పంటలను నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని ఆయన కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి ఎమ్డీ ఉస్మాన్, నాయకులు కూసం బుచయ్య, డోలె రామారావు, చిలుకల రాజన్న, పరికిరాల భూమయ్య, చిలుకల రాజన్న, మోకిడి బాపురావు, పెండెం నాగరాజు, నూటెంకి సతీష్, మంద భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రసాబాసగా లబ్ధిదారుల ఎంపిక



అధికారులతో మాట్లాడుతున్న దరఖాస్తుదారులు

శాయంపేట: మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభ రసాబాసగా జరిగింది. ఎంపీపీ బాసని రమాదేవి, ఎంపీడీవో కె.రమాదేవి, ఈవోపీఆర్డీ సరస్వతీ, సర్పంచ్ వల్పదాసి చంద్రమౌళిలు గ్రామసభకు హజరుకాగా, ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు హజరయ్యారు. 5 యూనిట్లకుగానూ 75 మంది దరఖాస్తు చేసుకోవడంతో గ్రామసభలో లబ్ధిదారుల ఎంపిక పక్రియ కష్టతరంగా మారింది. పెద్ద సంఖ్యలో గ్రామసభకు హజరు కావడంతో పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై నరేష్‌కుమార్ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. చివరకు పంచాయతీ వార్డుసభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీలు కలిసి నిరుపేదలను ఎంపిక చేసి జాబితా పంపించాలని పేర్కొంటూ సభ నుంచి ప్రజాప్రతినిధులు వెళ్ళిపోయారు.

'బాధిత కుటుంబానికి అండగా ఉంటాం'

దామెర: దామెర మండలంలోని ఊరుగొండ స్టేజీ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఊరుగొండ వీఆర్ఏ, సంఘమిత్ర సహకార సంఘం సభ్యుడు కునమల్ల నాగేశ్వర్‌రావు మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం సంఘమిత్ర సహకార సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గండు రామకృష్ణగౌడ్, సంఘం అధ్యక్షుడు కునమల్ల సురేందర్, ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల కోమల్‌రెడ్డి, కోశాధికారి దివాకర్, ముత్యాల జుగున్, సలేంద్ర సాంబాచారి, నూకల రవీందర్, కక్కెర్ల స్వామి, ఆరె వెంకట్‌రెడ్డి, రాజబాబు, వీరేశం పాల్గొన్నారు.

'కో-ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కారించాలి'

సంగెం: సాక్షారభారత్ కోఆర్డినేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు మంగళవారం నుంచి నిరవధికసమ్మెను చేస్తున్నట్లు మండల సాక్షారభారత్ గ్రామ కో-అర్డినేటర్లు సమ్మె నోటిసును ఎంపీపీ కట్టయ్య, ఎంపీడీవో భద్రునాయక్‌కు అందించారు. ఈ సందర్భంగా కక్కెర్ల సంతోష్ గౌడ్ మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కలిపించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పరకాల: పరకాల టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు దుబాసి వెంకటస్వామి తల్లి నర్సమ్మ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించి ఓదార్చారు. నర్సమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందగా ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పలువురు టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు రేయిన్‌కోట్ల పంపిణీ

గీసుగొండ: గ్రేటర్‌వరంగల్ 2వ డివిజన్ గొర్రెకుంటలో పారిశుధ్యకార్మికులకు రేయిన్‌కోట్లను, ప్లాస్టిక్ డబ్బాలను స్థానిక కార్పొరేటర్ ల్యాదెల్ల బాలయ్య సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడతూ పారిశుధ్య కార్మికులు గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించేందుకు ప్రజలు కూడా సహకరించి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాలకుర్తి సంపత్‌గౌడ్, వేణుగౌడ్, క్లైమెంట్, రవీందర్, నవీన్, రమేష్, రాము, భాస్కర్, సూపర్‌వైజర్ నరేందర్, జవాన్‌లు రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాల అందజేత

శాయంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు ప్యూర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేల విలువ చేసే లైబ్రరీ బుక్స్‌ను అందజేసినట్లు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగెం సొసైటీ వైస్ ఛైర్మన్ గా సదయ్య



సంగెం: సంగెం ప్రాథమిక సహకార సంఘంలో ఏర్పడిన ఖాళీని పాలక వర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు.సోమవారం సంఘ కార్యాలయంలో సొసైటీ ఛైర్మన్ సపావట్ కిషన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాగా, దండ పూర్ణచందర్‌ను ఏకగ్రీవంగా పాలక వర్గం ఎన్నుకుని ఆమోదించారు. అదే విధంగా సొసైటీ వైస్‌ఛైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన కొడూరి సదయ్యను పాలకవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

శాయంపేట: మండల కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోతుగంటి రజినీకర్, అరికిల్ల దేవయ్య పాల్గొన్నారు.

నేడు టీఆర్ఎస్ నియోజక వర్గ సమావేశం

దామెర: తెలంగాణ రాష్ట్ర సమితి పరకాల నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం 29న నిర్వహిస్తున్నట్లు దామెర మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్డీ జాకీర్ అలీ తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కాగా, సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సమాన వేతనం కల్పించాలి'

పరకాల: నగరపంచాయతీలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగులతో పాటుగా సమాన వేతనాన్ని కల్పించాలని టీఎంఈడబ్ల్యు మండల అధ్యక్షుడు దుప్పటి సుమన్‌సంజయ్ బాబు, కమిషనర్ రాజేశ్వర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రమాద బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈనెల 29, 30వ తేదీలలో కాంట్రాక్టు వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తామని తెలిపారు.

క్రషర్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ శాఖ

శాయంపేట: మండలంలోని మాందారిపేట గుట్టల్లోని మహిపాల్ స్టోన్ క్రషర్ స్థలాన్ని సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ వెంకటభాస్కర్ తెలిపారు. కొంత కాలంగా 632/1 సర్వేనెంబర్‌లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎలాంటి లీజు అనుమతులు లేకుండా స్టోన్ క్రషర్‌ను నిర్వహిస్తున్న క్రమంలో గత నెలలో నోటీసులు జారీ చేసి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. క్రషర్ నిర్వహణకు అనుమతులు ఉన్నప్పటికీ ప్రభుత్వ స్థలంలో క్రషర్‌ను నిర్వహిస్తుండటంతో పాటు పక్కా భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భవనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ హేమానాయక్, వీఆర్వోలు రఘు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన

గీసుగొండ: గ్రేటర్‌వరంగల్ 3వ డివిజన్ కట్టమల్లన్న చెరువు వద్ద చేపట్టే బతుకమ్మ వేడుకల కోసం నిర్మించే నూతనరోడ్డు పనులకు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు లింగం మౌనిక సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఈ కృష్ణమూర్తి, టీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ, లక్ష్మణ్‌రావు, రవితేజ, కొండా రాధ, రాజు, రత్నాకరాచారి, వెంకట్రాజం, నాగరాజు, శ్రీను, చిన్న, గోదాసి శివ, సతీష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

'హాక్-ఐ'తో సమాచారం ఇవ్వొచ్చు : ఎస్సై

పరకాల: తమ చేతిలో ఉన్న ఫోన్‌తో పోలీసులకు సమాచారాన్ని అందివ్వవచ్చునని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోలీసుల సేవలపై అవగాహన కల్పించారు. హాక్‌ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ సమాచారం పోలీసులకు తెలుపవచ్చునని అన్నారు. మహిళల రక్షణకు పోలీసుల సహాయానికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కాగా, కార్యక్రమంలో విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

'మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలి'



కొలిపాక రాణి

దామెర: సమాజంలో అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లే విధంగా మహిళాభ్యున్నతి కోసం కృషి చేయాలని తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి సాంబలక్ష్మీ అన్నారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా కో కన్వీనర్‌గా కొలిపాక రాణి నియామకమయ్యారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత, జిల్లా కన్వీనర్ నళినీనారాయణ, జిల్లా కో-కన్వీనర్ సాంబయ్య, మల్లేష్, చరణ్, సాంబలక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

జాగృతి యువత కన్వీనర్‌గా వేణు

పరకాల: తెలంగాణ జాగృతి యువజన విభాగం మండల కన్వీనర్‌గా బొల్లెంపెల్లి వేణును నియమించినట్లు టీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సోల్తి కిషోర్ ఓ ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేణు తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గణపతి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం



గవిచర్లలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవోలు ←

● **సంగెం:** మండలంలోని గవిచర్ల గ్రామంలోని వినాయక నగర్‌లో ఏర్పాటు చేసిన గణపతికి సోమవారం పూజారి కార్తిక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాల కట్టయ్య, నిర్వహకులు బొమ్మగాని నారాయణ, కొయ్యడి సదయ్య, పోషాల కుమారస్వామి, ముప్పు సాంబమూర్తి, ఎంపీడివో భద్రునాయక్, ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్, రిటైర్డ్ డీయస్‌వో వేలూరి రాజశేఖర్, బొంపెల్లి దిలిప్‌రావు, బొళ్లకుమార్, రంజీత్, ఈశ్వరయ్య, నాగేశ్, పరుశరాములు, రాజు, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **శాయంపేట:** మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో సోమవారం నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శాయంపేట ఎస్సైలు నరేష్‌కుమార్, రాజబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడిశెట్టి రవీందర్, జాగృతి నాయకులు అమ్మ అశోక్, యూత్ సభ్యులు అమ్మ రంజిత్‌కుమార్, కిరణ్, విష్ణు, సురేష్, సుమన్, నరేష్, శివ, ఎంపీటీసీ బుట్టి రమేష్ పాల్గొన్నారు.



విశ్వ క్రీడా వేదికపై భారత్ పేరు వినిపించేలా చేసిన ఘనాపాటి.. దశాబ్దాల క్రితమే ఒలింపిక్ క్రీడల్లో దేశానికి ఒకటి కాదు.. రెండు కాదు.. వరుసగా మూడుసార్లు పసిడి పతకాలు పండించిన సిసలైన విజేత.. ఆయన తర్వాత ఇప్పటివరకు ఒలింపిక్స్‌లో దేశానికి ఒక్క పతకం కూడా దక్కలేదు. అందుకే పెద్దలంటారు.. "కొందరు చిరస్థాయిగా నిలిచిపోతారు.. వారి స్థానాలను ఎవరూ భర్తీ చేయలేరని". దేశం, వేషం, భాష తేడా లేకుండా క్రీడాభిమానులందరి మదిదోచిన హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి నేడే. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాతీయ క్రీడ హాకీకి ఆదరణ కొరవడిన వైనంపై కథనమిది.



హాకీ ఆడుతున్న ఏసీపీ నాగరాజు (ఫైల్)

జాతీయ క్రీడ జాడేది?

- ఆదరణకు నోచుకోని హాకీ
- పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాకీకి గతమెంతో ఘనం
- జేఎన్ఎస్‌లో కానరాని హాకీ కోర్టు
- హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతికి ఏర్పాట్లు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

❑ వరంగల్ అర్బన్ స్పోర్ట్స్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాకీ క్రీడకు ఆదరణ కరువైంది. దీని గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. జిల్లా క్రీడా ప్రాధికారిక మండలి(డీఎస్ఏ) సైతం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీనితో జిల్లాలోని హాకీ క్రీడాకారులు నిరాశ,నిస్పృహల్లో కూరుకుపోతున్నారు. కోచ్‌లను కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఇది క్రమంగా కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన వరంగల్‌లో హాకీకి పూర్వవైభవం రావాలంటే ప్రభుత్వం చొరవచూపాలి. పాఠశాల స్థాయి నుంచి జాతీయ క్రీడపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి హాకీ శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేయాలి. వీటిలో శిక్షణ పొందే వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలి.

ఆ ఒక్కటీ మరిచారు..

- హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జెఎన్ఎస్)లో అన్ని క్రీడలకు కోర్టులున్నాయి కానీ హాకీకే లేదు. జెఎన్ఎస్‌లో క్రికెట్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, టెన్నిస్ తదితర క్రీడలకు విడివిడిగా కోర్టులను ఏర్పాటు చేశారు. వీటికి కోచ్‌లు కూడా ఉన్నారు. ఎవరికి వారు తమ కోర్టులను అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేసుకుంటున్నారు.
- కానీ హాకీ విషయంలోనే ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలు ఈ క్రీడ అనేది ఒకటి ఉన్నదన్న విషయాన్నే డీఎస్ఏ అధికారులు, కోచ్‌లు పూర్తిగా మరిచిపోయారు. హాకీ క్రీడ పట్ల అభిమానం ఉన్నవాళ్ళు శిక్షణ పొందడానికి అవసరైన సౌకర్యాలు ఏ మాత్రం జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో లేవు. అసలు కోర్టే లేకపోవడంతో క్రీడాకారులు హాకీని పట్టించుకోవడం మానేసారు.
- జేఎన్ఎస్‌లోనే కాకుండా కాకతీయ విశ్వవిద్యాలయం, కేఎంసీ, నిట్ తదితర విద్యా సంస్థల్లోనూ హాకీ కోర్టులు లేవు.

2005కు ముందు..

జేఎన్ఎస్‌లో 2005 సంవత్సరానికి ముందు హాకీ కోర్టు ఉండేది. అప్పట్లో క్రీడాకారులకు ఇది శిక్షణా కేంద్రంగా బాసిల్లింది. అనేక మంది క్రీడాకారులు ఈ కోర్టులోనే శిక్షణ తీసుకొని జాతీ స్థాయి పోటీల్లో రాణించారు. పలు పథకాలను సాధించారు. జిల్లాకు చెందిన పలువురు జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను సైతం పొందారు. ప్రస్తుతం ఏసీపీగా పని చేస్తున్న నాగరాజు వీరిలో ఉన్నారు. హాకీ క్రీడాకారిణి డాక్టర్ బబిత స్పోర్ట్స్ కోటాలోనే కేఎంసీలో ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందారు. ఇంకొందరు ఎస్ఐలుగా ఉద్యోగాల్లో చేరారు.



హాకీ స్టిక్స్ కొనేవారు లేరు



వరంగల్‌లో హాకీకి ఆదరణ పూర్తి తగ్గిపోయింది. ఇప్పుడు హాకీ స్టిక్స్ కొనే వారే లేకుండాపోయారు. ఇది వరకు మా షాపులో ఏటా 500ల నుంచి 1000 స్టిక్‌ల వరకు అమ్మకం చేసేది. హాకీ స్టిక్స్‌కు మంచి డిమాండ్ ఉండేది. ఇప్పుడు సంవత్సరానికి ఒక్కటి కూడా కొనేవారే లేకుండా పోయారు.

- పులి అనిల్, అనిల్ స్పోర్ట్ షాపు యజమాని


హాకీని విస్మరించడం దురదృష్టకరం



1979 నుంచి నేను హాకీని ఆడాను. 1992లో నేషనల్స్‌లో ఆడాను. అప్పట్లో మా ప్రాక్టీస్ అంతా జేఎన్ఎస్‌లోని జరిగేది. హాకీ క్రీడాకరులతో గ్రౌండ్ అంతా కళకళలాడుతూ కనిపించేది. ఇప్పుడు ఆ ప్రాభవమే లేదు. 2011లో జనగామలో డీఎస్పీగా పని చేసినప్పుడు వరంగల్‌లో హాకీ కోర్టు ఏర్పాటు కోసం ఎంతో ప్రయత్నించాను. హాకీ కోర్టు ఏర్పాటు కోసం అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా హామీ ఇచ్చారు. ఈ దిశగా ప్రయత్నం జరిగినా పూర్తిగా కార్యరూపం దాల్చలేకపోయింది.

- కె.నాగరాజు, ఏసీపీ, జాతీయ హాకీ క్రీడాకారుడు

హాకీని బతికించేందుకు శ్రమిస్తున్నాం



హాకీ క్రీడను బతికించుకునేందుకు శ్రమిస్తున్నాము. ఈ క్రీడను ప్రోత్సహించేందుకు మా వంతుగా వరంగల్ హాకీ అసోసియేషన్ ద్వారా కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. డీఎస్ఏ పక్షాన ఇప్పటి వరకు హాకీ కోచ్ లేడు. రాహుల్ బొజ్జా కలెక్టర్‌గా ఉన్నప్పుడు నన్ను హాకీ కోచ్‌గా నియమించినా డీఎస్ఏ అధికారులు ఇప్పటి వరకు జాయిన్ చేసుకోలేదు.

- ఎండీ హుస్సేన్, హాకీ కోచ్, మామునూరు

పూర్వవైభవాన్ని తీసుకురావాలి



వరంగల్‌లో హాకీకి పూర్వవైభవాన్ని తిరిగి తీసుకురావాలి. ఇందుకు అధికారులు, క్రీడా సంఘాలు పూనుకోవాలి. టోర్నమెంట్స్ కూడా అడపాదడపా జరుగుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ సహకారం ఉండాలి.

- ప్రభాకర్ రెడ్డి, కేఎంసీ ఫిజికల్ డైరెక్టర్

రైతు సమన్వయ కమిటీలు వస్తున్నాయ్..

- వచ్చే నెల 9 నాటికి ఏర్పాటు ప్రక్రియ పూర్తి
- నాలుగు అంచెలుగా సమితులు
- నామినేటెడ్ పద్ధతిలో సభ్యుల నియామకం
- ఎంపిక బాధ్యతలు మంత్రులకు అప్పగింత
- వచ్చేనెల 15 నుంచి మళ్లీ రైతు సర్వే



గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. వచ్చే నెల 9లోగా వీటి ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. వచ్చేనెల 15 నుంచి మళ్లీ రైతు సర్వే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జీవోను జారీ చేసింది. రైతులందరిని ఒకే వేదికపైకి తీసుకురావాలనే యత్నాల్లో ప్రభుత్వం నిమగ్నమైంది. ఇందుకు సమన్వయ సమితుల ఏర్పాటు దోహదపడుతుందని సర్కారు భావిస్తోంది.

❑ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

రైతుల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వం వాటి ఫలాలు రైతులందరికి చేరేలా చూడడంలో ఈ సమన్వయ సమితులు కృషి చేస్తాయి. సమన్వయ సమితులను నామినేషన్ పద్ధతి ద్వారా నియమిస్తారు. ఈ సమితులు నాలుగంచెలుగా ఉంటాయి. గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సమన్వయ సమితుల్లో 24 మంది చొప్పున సభ్యులు ఉంటారు. రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితిలో మాత్రం 42 మందికి చోటు లభిస్తుంది. ప్రతీ సమితికి ఒక కో ఆర్డినేటర్ కూడా ఉంటారు. ఈయనను కూడా నామినేషన్ పద్ధతి ద్వారానే నియమిస్తారు. రైతుల సంక్షేమం, వారి అభ్యున్నతికి, పంటలకు గిట్టుబాటు ధర దక్కేట్లు చూడడానికి రూ.500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ఈ నియామకాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

స్థానికులకే ప్రాధాన్యం..

- స్థానికంగా నివసిస్తూ పట్టాదారులైన రైతులనే సమితుల్లో సభ్యులుగా తీసుకుంటారు. మొత్తం సభ్యుల్లో ఒకటింట మూడో వంతు మహిళలు ఉండేలా చూస్తారు.
- సమితులకు రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ శాఖ నోడల్ విభాగంగా ఉంటుంది.
- వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.
- జిల్లా స్థాయిలో కలెక్టర్లు నోడల్ అధికారులుగా ఉంటారు.
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారు.

నామినేట్ బాధ్యతలు వీరికే..

- **వరంగల్ అర్బన్, రూరల్, జనగామ :** ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- **జయశంకర్, మహబూబాబాద్ :** రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి అజ్మీరా చందూలాల్

మరోసారి రైతుల వివరాల సేకరణ..

గ్రామాలవారిగా రైతుల జాబితాలను తయారు చేయడానికి మరో సారి రైతు సర్వేను నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే నెల 15 నుంచి డిసెంబర్ 15 వరకు నెల రోజుల పాటు ఈ సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయశాఖ అధికారుల సహకారంతో రెవెన్యూ ఉద్యోగులు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో పర్యటిస్తారు.

రేపు కడియం సమీక్ష

గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర రైతు సమన్వయ సమితుల ఏర్పాటుపై రేపు(ఈనెల 30న) ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. హన్మకొండ నక్కలగుట్టలోని నందనగార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు జరిగే సమీక్షా సమావేశంలో అయిదు జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, రెవెన్యూశాఖ, నీటిపారుదల, ప్రజారోగ్య శాఖ అధికారులు పాల్గొంటారు. ఇదే సమావేశంలో మిషన్ భగీరథ పనులపైనా సమీక్ష జరుపుతారు.

మహాజాతరపై నిర్లక్ష్యం



మేడారం మహాజాతర.... గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్కసారలమ్మను దర్శించుకునేందుకు కోట్లాది మంది భక్తులు మేడారం బాట పట్టనున్నారు. మరో ఐదు నెలల్లో జాతర జరగబోతుంటే ఏర్పాట్లు మాత్రం ఇంకా మొదలు కాలేదు. గిరిజన శాఖ మంత్రి ప్రాతినిధ్యంలోని ఈ జాతరకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయింపులు కాకపోవడం సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. జాతర సమీపిస్తున్న నిధుల కేటాయింపులో ప్రభుత్వం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే...

- మరో ఐదు నెలల్లో మేడారం మహాజాతర
- ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరకు నిధులు కరువు
- అభివృద్ధి పనులపై దృష్టిసారించని ప్రభుత్వం
- రూ.150 కోట్ల అంచనాలతో పంపిన ప్రతిపాదనల తిరస్కరణ
- రూ.100 కోట్ల అంచనాలతో మరోసారి ప్రతిపాదనలు
- సాక్షాత్తూ గిరిజన శాఖ మంత్రి ఇలాఖాపై చిన్నచూపు



❑ ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

మేడారం జాతర 2018 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనుంది. ఇందుకు ఇంకా ఏర్పాట్లు మొదలు కాలేదు. మరో ఐదు నెలల్లో జాతర జరగబోతుంటే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంపై భక్తుల్లో విస్మయం వ్యక్తమవుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారిగా మేడారం మహాజాతర జరగబోతోంది. దీంతో ఈ జాతరను వైభంగా నిర్వహించేందుకు అధికారులు గత 8 నెలల నుంచే కసరత్తు చేపట్టారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఇప్పటికే పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు చేపట్టారు. 2016లో మేడారం జాతర సందర్భంగా చేపట్టిన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆ జాతరలో రూ.183 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే అప్పుడు రూ.101.83కోట్లను కేటాయించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం మేడారం మహాజాతర కోసం గత మార్చి నెలలో రూ.152 కోట్లతో జాతరలో చేపట్టబోయే పనులపై అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించారు. అయితే ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు తిరస్కరించింది. దీంతో

సమీక్షించడంతోనే సరిపెట్టారు..

మరోసారి అధికారులు అంచనాలు కుదిస్తూ జూన్ 15వ తేదీన రూ.100కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. జూన్ 29న మంత్రి చందూలాల్ సమక్షంలో వివిధ శాఖల కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం రూ.100కోట్లతో చేసిన ప్రతిపాదనలకు సూచన ప్రాయంగా ప్రభుత్వం అంగీకరించినట్లు ప్రకటించారు. ఇది జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం మంజూరు చేయకపోవడం గమనార్హం.

ఎక్కడి పనులు అక్కడే...

ఈసారి జాతరకు సుమారు కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సుమారు 10వేల మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితోపాటు 4వేల మంది పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని, అలాగే జాతరలో సీసీ కెమెరాలు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అంతేకాకుండా జాతర ప్రాంగణం, జాతర జరిగే చుట్టూ పది కిలోమీటర్ల వరకు తాగునీటి సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జాతరకు వచ్చే రహదారులన్నీ మరమ్మతులు చేపట్టేందుకు నిధుల కోసం ప్రతిపాదనలు చేశారు.. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ జీవో ఇవ్వలేదు. అభివృద్ధి పనులకు టెండర్ల ఆహ్వానం, కాంట్రాక్టర్ల నియామకం, పనుల పూర్తికి లక్ష్యాల నిర్దేశం, నాణ్యతా పరిశీలన ఇదంతా సవ్యంగా జరగాలంటే ముందస్తుగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

పునరావాస కల్పనలో.. రూరల్ జిగేల్

నాటుసారా తయారీ, విక్రయాలు మానేసినవారికి అండగా నిలవడంలో భేష్

జీఈపీఆర్ఎస్ పథకం అమలులో సత్ఫలితాలు సాధిస్తున్న జిల్లా



రాజిపేటలో గువ్వ భాగ్యమ్మకు గేదెలను అందిస్తున్న ఎక్సైజ్ అధికారులు

❑ పరకాల (వరంగల్ రూరల్ జిల్లా)

నాటుసారా తయారీ, అమ్మకాలు మానేసిన వారికి పునరావాసం కల్పించే విషయంలో వరంగల్ రూరల్ జిల్లా సత్ఫలితాలు సాధిస్తూ రాష్ట్రం దృష్టిని ఆకట్టుకుంటోంది. నాటుసారా తయారీ మానేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందంజలో ఉంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఈపీఆర్ఎస్(గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాస పథకం) అమలులో భేష్ అనిపించుకుంటోంది 'రూరల్'.

జీఈపీఆర్ఎస్ పథకంలో భాగంగా గుడుంబా తయారీ, అమ్మకాలు మానేసిన వారిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.2లక్షలు కేటాయిస్తారు. ఇందులో వందశాతం సబ్సిడీ ఇస్తారు. అంటే ఇచ్చే రుణం మొత్తంలో ఒక్కరూపాయి కూడా తిరిగి కట్టాల్సిన అవసరం లేదు. అందుకే ప్రభుత్వానికి సంబంధించిన ఇతర సంక్షేమ పథకాల్లాగే జీఈపీఆర్ఎస్‌కు కూడా రోజూ వందలాది దరఖాస్తులు ఎక్సైజ్ స్టేషన్లలో అందుతున్నాయి. రూరల్ జిల్లాకు మంజూరైన 122 యూనిట్లలో అన్నీ లబ్ధిదారులకు కేటాయించడం విశేషం. దీంతో చాలామేరకు గుడుంబా అమ్మకాలు, తయారీ కంటికి కనిపించకుండా పోయింది.

122/2000...

రూరల్ జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లకు 2వేల మందికిపైగా గుడుంబా తయారీ, అమ్మకాలు మానేశామంటూ దరఖాస్తులు సమర్పించారు. వారిలో అర్హులైన 122 మందిని అధికారులు గుర్తించారు. జనవరి 2015 నుంచి సెప్టెంబర్ 2016 వరకు గుడుంబాను తరలిస్తూ, అమ్మకాలు జరుపుతూ కేసులు నమోదైన వారిని అర్హులుగా గుర్తించి, యూనిట్లు అందించారు. రుణంతో కొందరు గేదెలు కొని పాడిరంగంపై దృష్టిసారించగా, ఇంకొందరు గొర్రెల పెంపకాన్ని ఎంపిక చేసుకున్నారు. మరికొందరు ఆటోలు నడుపుతూ ఉపాధి పొందుతుండగా, పలువురు మొబైల్ షాపులు ఏర్పాటు చేసుకున్నారు.

యూనిట్ల కేటాయింపు జరిగిందిలా..

- రూరల్ జిల్లాకు 122యూనిట్లకు గాను రూ. 24.4 కోట్లను అందించి వంద శాతం సబ్సిడీ అందిస్తున్నారు.
- నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్లకు గానూ 36 మంది ఎస్టీలకు, 42 మంది బీసీలకు, 44 మంది ఎస్సీలకు కేటాయించారు.
- కేటాయించిన వాటిలో ఆటోలు 46 యూనిట్లు, గొర్రెలు 39 యూనిట్లు, గేదెలు 35యూనిట్లు, సెల్‌ఫోన్‌షాపులు 2 యూనిట్లు ఉన్నాయి.
- నర్సంపేటకు 21 యూనిట్ల ఆటోలు, 20 యూనిట్లు గేదెలు, 13 యూనిట్ల గొర్రెలు, వర్ధన్నపేటకు 13 యూనిట్ల ఆటోలు, 11 గొర్రెల యూనిట్లు, 5 గేదెల యూనిట్లు, 2 సెల్‌ఫోన్ యూనిట్లు, పరకాలకుగాను 12 ఆటో యూనిట్లు, 15 గొర్రెల యూనిట్లు, 10 గేదెల యూనిట్లను అందించారు.
- గొర్రెల యూనిట్‌లో ప్రతి యూనిట్‌కు 31గొర్రెలు ఉంటాయి. గేదెల యూనిట్‌లో 3 గేదెలను అందిస్తారు.

ఉన్నతాధికారుల సహకారంతో..



రూరల్ జిల్లా అధికారుల సహకారంతో జిల్లాలో పూర్తి స్థాయిలో గుడుంబా తయారీని నిలువరించేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలతో గుడుంబా తయారీ మానేసినవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తున్నాం.

- జగన్నాథరావు, పరకాల ఎక్సైజ్ సీఐ

జీవితంపై భరోసా వచ్చింది



ప్రభుత్వం అందించిన చేయూతతో జీవితంపై భరోసా వచ్చింది. గతంలో పూట గడవాలంటే గుడుంబా అమ్మక తప్పలేదు. జైలుకు వెళ్లినా, మళ్లీ బయటికొచ్చి గుడుంబా అమ్మేదాన్ని. ప్రభుత్వం 31 గొర్రెలను అందించింది. ఇక వాటిని సాదుకుంటూ ఉపాధి పొందుతాను.

- కె.సరోజన, పరకాల, లబ్ధిదారురాలు


రోడ్డున పడ్డ బతుకులను కాపాడారు



గుంట భూమి లేక చేసేందుకు పని లేక గుడుంబా అమ్మేవాళ్లం. కుటుంబ పోషణ కోసం గుడుంబాను అమ్మక తప్పలేదు. ప్రభుత్వ డబ్బులతో అధికారులు ఆటోను అందించారు. రోడ్డున పడిన మా బతుకులను కాపాడారు.

- దుప్పటి పుష్ప, పరకాల

ఈ సాయం మరువలేం



గుడుంబా తయారీ మానేసిన వారికి ఈ తరహాలో ఇప్పటిదాకా ఏ ప్రభుత్వం కూడా సాయం చేయలేదు. ఈరోజు మేం నాలుగు మెతుకులు తింటున్నామంటే ప్రభుత్వం అందించిన సాయం వల్లే.

- ఆంబోతు హరిత, గీసుకొండ

The new Chairman of Railway Board?

Current Affairs & GK

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these
2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above
3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these
4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26
5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana
6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh
7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None
8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie
9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these
10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh
11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg
12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan
13. **The Government of India's Disinvestment Target for 2017-18?**



A. Ravi Prakash Reddy
Senior Faculty

1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these
14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these
15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden
16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these
19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China
20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar
21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)
22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza
23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above
24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these
25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above
26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto
27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.
28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%
29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December
30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka
31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above
32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above
33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan
34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros
35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy
36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above
37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru
38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these
39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these
40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

